**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


ప్రచురణార్థం/ ప్రసారార్థం :

**విజయవాడ,**
**తేది : 5 నవంబర్, 2020.**

**అక్రమ అరెస్టులను ఖండించండి**

నవంబరు 5 (గురువారం) సిపిఐ(యం), రైతు సంఘాల నాయకుల, కార్యకర్తల అక్రమ అరెస్టులను ఖండిస్తూ సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పి.మధు ఈ క్రింది ప్రకటన చేశారు.

మోదీ ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు కార్పొరేట్ అనుకూల, రైతాంగ వ్యతిరేక వ్యవసాయ చట్టాలను, విద్యుత్ చట్ట సవరణలను రద్దు చేయాలనే డిమాండ్‌తో అఖిల భారత కిసాన్ సభ దేశవ్యాప్త పిలుపులో భాగంగా ఈ రోజు రాష్ట్ర వ్యాపితంగా రైతులు, ఇతర ప్రజాసంఘాల కార్యకర్తలు ప్రదర్శనలు, దిష్టిబొమ్మలు దగ్ధం చేశారు. ఈ కార్యక్రమాన్ని అడ్డుకుంటూ రాష్ట్ర వ్యాపితంగా జిల్లాల్లో పోలీసులు ముందస్తు అరెస్టులు, ప్రజావ్యతిరేక చట్టాలను శాంతియుతంగా నిరసిస్తున్న ఆందోళనకారులను అక్రమంగా అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. పశ్చిమ గోదావరి జిల్లాలో ప్రభుత్వ కార్యక్రమాల కోసం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పర్యటన సందర్భంగానూ ముందస్తు అరెస్టులు చేశారు. సిపిఐ(యం) పార్టీ ఎటువంటి నిరసనలకూ పిలుపు ఇవ్వలేదు. సిపిఐ(యం), వామపక్షాల నాయకులను, సిఐటియు, రైతు సంఘాల కార్యకర్తలను ముందస్తు అరెస్టులు, గృహ నిర్బంధాలు చేయడాన్ని ఖండిస్తున్నాం.

ఈ విధంగా ముందస్తు అరెస్టులు చేయడాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.

జె. ప్రభాకర్

**(జె.ప్రభాకర్)**

ఆఫీసు కార్యదర్శి